

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 24, ఆగస్టు 2025 పేజీలు - 8




# కమ్యూనిస్ట్, వామపక్ష భావజాలానికి తీరని లోటు

## కమ్యూనిస్టు అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సిపిఐ అగ్రనేత మాజీ ఎంపీ సూరవరం సుధాకర్ రెడ్డి (83) శనివారం కన్నుమూశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, వామపక్ష భావజాలానికి తీరని లోటు అని ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు పార్టీల రాజకీయ ప్రతినిధులు, ప్రజలు భావిస్తున్నారు. సంపన్న వర్గంలో పుట్టి శ్రామిక ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధారంగా విశేషలు అందించిన అత్యుత్తమ కమ్యూనిస్ట్ అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి అని పలువురు నేతలు కొనియాడుతున్నారు. సుధాకర్ రెడ్డి జీవితాన్ని భావితరాలు బాసటగా తీసుకొని అతని మేధోసంపత్తి, పోరాట పట్టిన, ప్రజా ఉద్యమ నేపథ్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పలు రాజకీయ పార్టీల నేతలు పేర్కొంటున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అనంతరం వచ్చిన తొలి తరం విద్యార్థి యువజన కార్మిక నాయకుడిగా, నిర్మాణ దక్షుడిగా కమ్యూనిస్టు ఉద్యమ అనేక విలయాలు ప్రళయాలలో మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన దేశాలు అమర జీవి సురవరం సుధాకర్ రెడ్డి అని పలువురు కొనియాడారు. చారిత్రాత్మకమైన నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యునిగా, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అద్భుతమైన వ్యక్తిగా పామరుల నుండి పండితుల వరకు మెప్పు పొందిన కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు సురవరమని పలువురు నాయకులు కొనియాడుతున్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని పార్టీ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన మహోన్నత వ్యక్తి సురవరం అని ఆయనకు ఉన్న ఆస్తులను ప్రజలకు ధారార్థత్వం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేత సురవరమని సిపిఐ పార్టీకి మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేసే ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానీయుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని పలువురు మేధావులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పేర్కొంటున్నారు.



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న

# దరఖాస్తులను వారం రోజుల్లో సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తుతో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం, వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు,వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం, ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ మిగతా 3లో

# వినాయక నవరాత్రి ఉత్సవాలు

## శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి



## - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో**

రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు,డి.జెలకు అనుమతి లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు.మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలనీ సూచించారు.సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండప నిర్వాహకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలన్నారు. మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల అనుమతులు తీసుకోవాలని చెప్పారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి, గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల స్టేజ్, షెడ్ ఏర్పాటు చేయాలన్నారు. మిగతా 3లో

# ప్రజల అభిమానం పొందేలా పోలీసు విధులు నిర్వహించాలి

## చివ్వేంల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహా






చివ్వేంల, మేజర్‌న్యూస్ : ప్రజల అభిమానం పొందేలా పోలీసు విధులు నిర్వహించాలనీ జిల్లా ఎస్పీ కే.నరసింహ అన్నారు. శనివారం చివ్వేంల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి అనంతరం ఆయన మాట్లాడారు. పోలీసులు క్రమశిక్షణతో పని చేయాలనీ, స్నేహపూర్వక పోలింగ్ నిర్వహిస్తూ ప్రజల అభిమానం పొందాలనీ సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్‌ను, గ్రామాల హద్దులను, కేసు రికార్డ్సను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి ఆయన సమీక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలనీ రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులు పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలనీ, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ప్రతి విషయమును, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల్ని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలనీ, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. సామాజిక కార్యక్రమాలు, అక్రమరవాణా, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సిసి కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. ఎస్పి వెంట డిఎస్పి ప్రసన్న కుమార్, రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, ఎస్ఐ మహేశ్వరు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటు



మునగాల, మేజర్‌న్యూస్ : సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనం, సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో ఉద్యమం బాట పట్టి విద్యార్థి నాయకుడిగా యువజన సంఘం నాయకుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్రెడ్డి పేద ప్రజల కోసం పనిచేశారని అన్నారు. సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభలలో పోరాడారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న రామయ్య, రాఘవ రెడ్డి, శ్రీను, తండు శ్రీను, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డి, కాసర్ల వెంకట్, కెఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత



కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించి ఘనంగా సంతాపం తెలియజేసినారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆహోర్నిశలు ప్రజా పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందు భాగంలో ఉండుటకు ఆయన వంతు కృషి చేసే వారిని వారన్నారు ఆయన తుది శ్వాస వరకు మీరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి మీ మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి తీరని లోటుని వారన్నారు కమ్యూనిస్టు పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయిన మీ ఆశయ సాధన అజా రామరం అందుకో మా విప్లవ జోహార్లు జోహార్ రెడ్ స్టార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి జోహార్ జోహార్ వారికి ఘనంగా నివాళులర్పించిన వారిలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిలు జిల్లా యాదగిరి పోలేపల్లి ఉదయ్ కుమార్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనాయక్, మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి షమీం మహిళా సమైక్య నాయకురాలు బంటు రాజేశ్వరి, సులోచన సమితి సభ్యులు ఎర్రమాద శ్రీనివాస్ రెడ్డి, బసక పరమేష్, రవి నాయక్ పాల్గొన్నారు.

**మునుగోడు :** మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శనివారం మరణం పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. నల్గొండ పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. నిబద్ధత గల నాయకునిగా దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



**రామన్నపేట :** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్



సభ్యులు కామ్రడే సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సిపిఐకి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహా అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన సిపిఐ నాయకులతో కలసి కామ్రడ్ సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1970లో కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా పనిచేసి ఢిల్లీలో నివాసం ఉంటూ విద్యార్థి, యువజన సమస్యలపై ఎనలేని పోరాటం చేసిన ఘన చరిత్ర సుధాకర్‌రెడ్డిదని అన్నారు. రాబోయే భావితరాలకు సురవరం ఆదర్శప్రాయని, విషయ పరిజ్ఞానం గల అటువంటి నాయకుడని, గొప్ప కమ్యూనిస్టు యోధులని అలాంటి నాయకుడి ఆశయాలు నెరవేర్చడానికి సిపిఐ పార్టీ అభివృద్ధికి కంకణ బద్దులై కార్యకర్తలు పనిచేయాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎర్ర ర మేష్, బాలగోని మల్లయ్య, రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, బగవంత గంగాపురం, వెంకటయ్య, ఉట్కూరు కృష్ణ, రామచంద్రం, శివరాత్రి సమ్మయ్య, పెండెం రవీందర్, జగన్నాథం, మల్లేష్, పల్లె మల్లేష్, రమేష్, కళ్లెం యాదగిరి, శివరాజ్, నరసింహా, వివిధ పార్టీల నాయకులు జెల్లా వెంకటేశం, బావనపల్లి బాలరాజు, కందుల హనుమంతు, కేశవదాసు వెంకటేశం, లక్ష్మీపతి పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం



సుధాకర్‌రెడ్డి మరణం సిపిఐకి తీరనిలోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్టసభలలో పోరాడినారని ఆయన అన్నారు. యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు అండగా నిలిచారని ఆయన అన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య, త్రిపురం సుధాకర్‌రెడ్డి, బిల్లా కనకయ్య, యడ్ల అంజిరెడ్డి, ప్రధాని సైదులు, పంగ సైదులు, సైదయ్య, సైదులు, ముండ్ల కోటయ్య పాల్గొన్నారు.

**చండూర్ :** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటీ యన్



అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి, సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల సమితి కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, దోటి వెంకన్న, బరిగల వెంకటేష్, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, గంటా రమేష్, ఇరిగి సంజీవ, బోయపల్లి బిక్షమయ్య, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆదోని వెంకటేశం, జక్కలి రవీందర్, సిపిఐ నాయకులు పల్లె నరసింహ, మల్లేశం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి సేవలు మరువలేనివని సిపిఎం పురపాలక కమిటి కార్యదర్శి గౌశిక కరుణాకర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవనంలో మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి సిపిఎం నేతలు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటి సభ్యులు ఎండి పాష, సిపిఎం పురపాలక కమిటి



కార్యదర్శి గౌశిక కరుణాకర్ మాట్లాడుతూ.. పేద ప్రజల పక్షన అనేక ఉద్యమాలు చేసి పొరాడి సాధించిన గొప్ప వ్యక్తని కొనియాడారు. రెండు సార్లు ఎంపిగా ఎన్నికై జిల్లాలొ ప్రజా సమస్యల సాధనకై కృషి చేశారని అన్నారు. జాతియ నాయకత్వ స్థానంలొ నిలిచి తెలుగు వారి గౌరవాన్ని నిలిపారని అన్నారు. కమ్యునిస్టులు గా పుట్టి మరణించడం అంటే మహత్ములుగా మరణించడం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గంగాదేవి సైదులు, డి.నర్సిరెడ్డి, ఆర్ కిష్టయ్య, బి నర్సింహ, బి దాసు, బి దశరథ, పి ధర్మారెడ్డి బి స్వామి, జి ఐలయ్య, జంగయ్య, పాండు, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి



నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం మృతి చెందడం జరిగింది. శనివారం రోజు యాదగిరిగుట్టలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోదా శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి వామపక్ష విద్యార్థి ఉద్యమాల ద్వారా ఆకర్షితులై విద్యార్థి యువజన సమాఖ్యలలో రాష్ట్ర దేశ స్థాయిలో పనిచేసే భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ పార్టీ కార్యదర్శిగా, దేశ ప్రజలకు కార్మిక కర్షక ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పైన ఉద్యమాలు నడిపించిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా రెండు పర్యాయములు ఎన్నికై నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి సమస్యల పైన ఫ్లోరైడ్ సమస్యల పైన పార్లమెంటులో గల వ్యక్తి ఈ ప్రాంత సమస్యలను వినిపించినటువంటి ప్రముఖ పార్లమెంటేరియన్ అని కొనియాడారు. అదేవిధంగా భారతదేశంలో లక్షలాదిమంది వ్యవసాయ కూలీలకు సంబంధించి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో రూపకల్పన చేసినటువంటి సుధాకర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కలపెల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి ఆరె పుష్ప, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య,పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, అనంతుల నరసింహ, చందునాయక్, వెంకటేష్, స్వామి, కోనేరు శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# తుర్కపల్లిలో ఘనంగా టీఎల్ఎం మేళ

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ ప్రదర్శించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాలతి ఆధ్వర్యంలో తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డిలు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అందరూలో కాస్ట్, నో కాస్ట్ మెటీరియల్ను అనగా ఖర్చు లేని అతి తక్కువ ఖర్చుతో కూడినటువంటి మెటీరియల్ను తయారు చేయడం జరిగిందన్నారు. వారు నిత్యం పాఠశాలల్లో ఈ మెటీరియల్ ఉపయోగిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాంపల్లి శ్రీనివాస్, మంజూష రాణి, స్వరూపారాణి, బాలమణి ఆధ్వర్యంలో బెస్ట్ టిఎల్ఎంను సెలెక్ట్ చేశారు. తెలుగు సబ్జెక్టులో ప్రథమ స్థానం ప్రాథమిక పాఠశాల ఎంజి బండల్, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల కోనాపురం, ఇంగ్లీషులో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల ములకలపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల మాదాపురం, గణిత విభాగంలో మొదటి స్థానం ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలపురం, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల రాంపూర్ తండా, పరిసరాల విజ్ఞానంలో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల నాగాయపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల తుర్కపల్లిలు నిలిచాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగే టీఎల్ఎం మేలుకు ఎంపిక కాబడతాయని ఎంఈఓ మాలతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులకు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య భోజన సదుపాయం కల్పించారు. మెమొంటోలను ఇటికాల మల్లేశం, శాలువలు జక్కుల సుభాషిని సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మండల బాధ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు కతువాలో పడి రైతు మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు కాలు జారి రైతు కతువాలో పడి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని బికుమల్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కప్పల అంజయ్య (73) తన వ్యవసాయ క్షేత్రంలో కొలిశెట్టి రాజయ్య కతువాలో బోరు బయటికి తీస్తుండగా ప్రమాదశాత్తు కాలుజారి కతువాలో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# వెంకటేశ్వర్లు మృతి బాధాకరం

## – మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని తాడువాయి గ్రామం చెందిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యం తో మరణించటం బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్  శనివారం అన్నారు. మృత దేహానికి పూల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మునగాల మాజీ జడ్పీటీసీ కోలా ఉపేందర్, చిమిర్యాల మాజీ సింగల్ విండో చైర్మన్ ముత్తవరపు రమేష్, తడ్వాయ్ గ్రామం పెద్దలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం మోసంగి గ్రామానికి చెందిన బొంగరాల శ్రీధర్ (21) శుక్రవారం సాయంత్రం మృతుని తల్లి ఏం పని చేయకుండా తిరుగుతున్నావని మందలించడంతో మన స్థాపం చెంది ఇంట్లోనే ఉన్నటువంటి ఫ్యాన్‌కి లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బొంగరాల శ్రీధర్ మృతిపై ఫిర్యాదు రాగా గుర్రంపోడ్ ఎస్ఐ పసుపు లేటి మధు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకుని, మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలలని. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం అన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం సూచనలు చేస్తారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విదిగా ఏర్పాటు చేసుకోవాలిని మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలిని ఎస్పీ సూచించారు.

## అత్యధికంగా విద్యార్థులు చేరిన ప్రభుత్వ పాఠశాలలకే

# నా పూర్తి నిధుల కేటాయింపు

## – ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి




మునుగోడు, మేజర్‌న్యూస్ : అత్యధికంగా విద్యార్థులు చేరిన ప్రభుత్వ పాఠశాలలకే నా పూర్తి నిధుల కేటాయింపు జరుగుతుందని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నల్లగొండ జిల్లా పర్యటనలో బాగంగా మునుగోడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో నూతనంగా చేరిన 206 మంది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, ఉపాధ్యాయుల శ్రేయస్సు కై నిరంతరం ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. మునుగోడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగినందుకు ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షగౌడ్‌ని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులకు ధన్యవాదములు తెలియజేసి అభినందించారు. ప్రాథమిక పాఠశాల మునుగోడుకు రెండు తరగతి గదులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రెండు తరగతి గదులు మంజూరి చేసినందుకు ఎమ్మెల్సీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ సంఘం రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జైనారెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్, పత్రిక సబ్ ఎడిటర్ గాద వెంకటరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళావతి, మునుగోడు మండల అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి మేకల అన్నేపు రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన మండల సమాఖ్య

# ఏపీఎం దాసరి మైసేశ్వర రావుకు ఘన సన్మానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా (ఏపీఎం) గత కొంత కాలంగా పని చేసి కనగల్ మండలానికి బదిలీపై వెళ్లిన దాసరి దాసరి మైసేశ్వర రావుకు శుక్రవారం రాత్రి మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఏపీఎం గోవుల మోహన్ మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా మహిళా సంఘాల బలవపేతం చేయడంలో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన దాసరి మైసేశ్వర రావుకు సేవలు హర్షణీయం అన్నారు. అనంతరం విఓఏ అధ్యక్షులు, గ్రామ సంఘ బంధం అధ్యక్షులు, సిబ్బంది ఆయనను శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేసినారు. కొత్త మండలంలో మరింత గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు. బదిలీ పై వెళ్లిన  దాసరి మైసేశ్వర రావు మాట్లాడుతూ సంఘాలను బలోపేతం చేయడంలో సహకరించిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు సిలివేరు శ్రీనివాస్, పాలకూరి అంజయ్య గౌడ్, తంబాల శంకర్, జాల మల్లేశ్వరి, వివోఏల సంఘం మండల అధ్యక్షుడు పిట్టల రఘు, ప్రధాన కార్యదర్శి సుజాత, కోశాధికారి వేమిరెడ్డి ధనమ్మ, వివోఏలు జెనీగల ముత్యాలు, వనం ఎంకన్న, మేడి యాదగిరి, లలిత రెడ్డి, దొడ్డి రవికుమార్, జీడిమడ్ల లావణ్య, పద్మ, సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ దుర్గా, అకౌంటెంట్ రాణి పాల్గొన్నారు.



# దరఖాస్తులను వారం రోజుల్లో సమర్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు కృషి చేయాలని, ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు. ఆర్‌డిఓ సబ్ కలెక్టర్‌లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు, తహసిల్దారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నింటిని తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకు సమర్పించాలని, ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ చేశారు. ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులు మాట్లాడారు.

# ముగిసిన దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి అంత్యక్రియలు

## అంతిమయాత్రలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు

## నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, ప్రముఖులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జెన్నారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, నియోజకవర్గ, మండల, గ్రామ ప్రజల నడుమ తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. వారిని చివరిసారిగా చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యుల నడుమ వారి అంతిమ యాత్రను గ్రామంలో రెండు గంటలపాటు నిర్వహించారు. ఆధునిక వ్యవసాయం చేయడంలో మంచి పట్టున్న శ్యామ్ సుందర్ రెడ్డి తాను చిన్ననాటి నుండి నివసించిన తనకిష్టమైన వ్యవసాయ క్షేత్రం లోనే తన అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొప్పుల వేణా రెడ్డి, తీగల గిరిధర్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, గుడిపాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్యాంసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, జలగం యాగానందం, లింగాల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్, పసుల వెంకన్న యాదవ్, మూడగుండ్ల జనార్ధన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి నియామకమునకు నోటిఫికేషన్ జారీ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః మండలంలోని లింగగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయానికి ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాదాయ ధర్మదాయశాఖ ఉపకమిషనర్ హైదరాబాద్ వారి నుండి నోటిఫికేషన్ జారీ ఉత్తర్వులు వెలువడినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  ఆసక్తి గలవారు 20 రోజులలోగా ధర్మకర్తల మండలి సభ్యుల నియామకమునకు సహాయ కమిషనర్ దేవాదాయధర్మదాయశాఖ నల్లగొండ, ఉప కమిషనర్ దేవాదాయశాఖ హైదరాబాద్ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరు ఆహ్లాద వాతావరణంలో భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకో వాలని కోరారు. అలాగే రాత్రి వేళల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అన్ని కులాలు, మతాలు కలిసి మెలసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ



సమావేశం నిర్వహించారు. వినాయక చవితి నిమజ్జనం ప్రశాంతమైన వార్తలలో జరుపుకోవాలని సిఐ రాజు అన్నారు. చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులు కుల సంఘాలు, మత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ శోభాయాత్ర సమయంలో వివిధ శాఖల అధికారులు పోలీసు సిబ్బందికి సహకరించి నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా పై అధికారుల ఆదేశానుసారం చింతపల్లి మండలంలోని డిజే షాపు నిర్వహిస్తున్న 11 మంది వ్యక్తులను తహిసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు చింతపల్లి ఎస్సై. ముత్యాల రామ్మూర్తి తెలిపారు. చింతపల్లి మండలంలో మండపాల వద్ద ఎవరైనా డీజేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. 34 గ్రామపంచాయతీల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, శాంతి సంఘం సభ్యులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

**మర్రిగూడ :** అధికారుల అనుమతి తీసుకోకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు వినాయక విగ్రహం ప్రతిష్టించొద్దని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు అన్నారు. శనివారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఐ రాజు పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో నిర్వహించే గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీసులు పలు సూచనలు చేశారు. వినాయక విగ్రహ అనుమతి కోసం https://policeportal.tspolice.gov.in/index.htm లింకు ద్వారా ఆన్లైన్లో అప్లై చేసి అప్లికేషన్ ప్రింట్ అవుట్ తమ వద్ద అందుబాటులో ఉంచుకోవాలని సీఐ పేర్కొన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకుల పై ఉందన్నారు. నిర్వాహకుల పేరు, వారి వివరాలు, నిమజ్జన తేదీ వంటి పూర్తి సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని సూచించారు. గణేష్ నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాల వద్ద ప్రజలకు ఇబ్బంది కలిగించేలా మద్యం తాగి పట్టుబడితే క్రిమినల్ కేసులు పెడతామని ఈ సందర్భంగా పోలీసులు వారికి హెచ్చరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు గమనించి పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా సంయమనంతో పండగలు నిర్వహించుకోవాలని సూచించినారు.



**అడవిదేవులపల్లి :** ఈ నెల 27న నుండి జరగనున్న గణేష్‌నవరాత్రి ఉత్సవాలను



ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండల తహసీల్దార్ రాగ్యానాయక్, ఎస్ఐ రాజశేఖర్‌లు మండల ప్రజలను కోరారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ రాగ్యనాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లా డుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకుని కృష్ణానది తీరాన కూడా నిమజ్జనానికి వెళ్లే భక్తులకు అసౌకర్యానికి గురికాకుండా పూర్తిగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. కులమతాలకు అతీతంగా అందరై ఐక్యమత్యంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**హాలియా :** హాలియా పట్టణం, అనుముల మండల పరిధిలో గణేష్ నవరాత్రి



ఉత్సవాలు ప్రశాంతంగా, భద్రతగా నిర్వహించేందుకు హాలియా పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గణేష్ మండప నిర్వాహకులు, అనుముల మండల పెద్దలు, హాలియా పట్టణానికి చెందిన సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన, శోభాయాత్రలు మరియు నిమజ్జనం కార్యక్రమాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన సూచనలను ఎస్సై సాయి ప్రశాంత్ వివరించారు. ప్రతి మండప నిర్వాహకుడు తప్పనిసరిగా అనుమతి పత్రం తీసుకోవాలని, శబ్ద కాలుష్యం కలిగించే డిజేలను వాడకూడదని, ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ శాఖతో సమన్వయం కలిగి ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ హాలియా సతీష్ రెడ్డి, ఎస్ఐ హాలియా సాయి ప్రశాంత్ పాల్గొని నిర్వాహకులకు సూచనలు అందజేశారు.

# బీసీల రిజర్వేషన్ల పై అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

## – జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః బీసీల రిజర్వేషన్ల పట్ల అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీసీభవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, బీసీ బిల్లుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. బీసీలకు అన్యాయం చేయవద్దని కోరారు. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు రాజ్యాంగపరంగా అందవలసిన వాటా అందలేదని ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీల పట్ల సముచితమైన నిర్ణయం తీసుకుని రిజర్వేషన్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా యరగాని గురుస్వామిగౌడ్, గోపాలపురం యూత్ అధ్యక్షుడిగా చీకూరి అశోక్‌గౌడ్, 20 వార్డు అధ్యక్షుడిగా గొట్టె ఆంజనేయులు, 28వ వార్డు ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకటేశ్వర్లుగౌడ్, 26వ వార్డు అధ్యక్షుడిగా సంగిశెట్టి వెంకటేశ్వర్లను నియమిస్తూ నియామక పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ, నరసింహా చారి, అశోక్, మధు, నాగమణి,వాణి, సీతమ్మ, సరస్వతీ, సీతమ్మ, లిత, శివ, శేఖర్, శ్రీనివాస్, బ్రహ్మచారి, అనీఫ్, అఖిల్, శ్రీనివాస్‌గౌడ్, శివ, సైదయ్య, శివ, కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పేరుకపోయిన పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి



నాగారం మేజర్ న్యూస్ ః గ్రామాల్లో అంటు వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి, డి.కొత్తపల్లి గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటు వ్యాధులు విష జ్వరాలు రాకుండా ఉండాలంటే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడిపల్లి గ్రామంలో మురుగు కాలువలు నిర్మాణం చేయకపోవడంతో బజారులన్ని బురదమయంగా మారాయని అన్నారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో వీధిలైట్లు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఫణిగిరి నుండి మామిడిపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారిందని వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వితంతు వికలాంగుల వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని అన్నారు. పాలకులు మారుతున్న ప్రజల జీవితాల్లో మార్పులు మాత్రం రావడం లేదని అన్నారు. ఓట్లప్పుడు ఉన్న శ్రద్ధ ప్రజలకు సమస్యలు వస్తే పట్టించుకునే పరిస్థితి లేదని తెలిపారు. రైతాంగానికి ఎరువులు యూరియా కొరత తీర్చడంలో విఫలమైందని విమర్శించారు. నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తికి డి.కొత్తపల్లి నుండి వెళ్లాలంటే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వరదలు వచ్చిన సందర్భంలో డి.కొత్తపల్లి నుండి శాతినగర్ వెళ్లే దారిలో కల్వర్టు వద్ద వరద ఉధృతి పెరగడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రారెడ్డి నగర్‌లో వీధిలైట్లు వెలగకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. గ్రామాలకు ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు సకాలంలో కేటాయించకపోవడంతో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వెంటనేఉ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులతో పాలన కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పోలీసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూరి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, నాయకులు దేవరకొండ వెంకన్న, కండి పద్మ, మొలకపురి వెంకన్న, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో అంతరిక్ష దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మేజర్ నూస్ః
అంతరిక్ష పరిశోధనలపై, భారత కీర్తి ప్రతిష్టలు విద్యార్థులకు తెలుస్తాయని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రీన్ గ్రోవ్ పాఠశాల బండి వీణ– అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణ కేంద్రం లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాకేట్ల నమూనలను, విక్రమ్ ల్యాండర్ నమూనలను తయారు చేసి వాటి పని తీరును ప్రదర్శించి వివరించారు. అస్ట్రోనట్స్ వేషదరణలో విద్యార్థులు అలరించారు. వేడుకల సందర్భంగా వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరక్టర్ ఎస్ లక్ష్మి , అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# మార్వాడి గో బ్యాక్ మూమెంట్‌కు మా మద్దతు

## – మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్



చండూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో మార్వాడి గుజరాతిల ఆగడాలు మితిమీరి పోయి తెలంగాణ ప్రజల్ని బెదిరించి కొట్టే స్థాయిలో విర్రవీగడాన్ని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ తీవ్రంగా తప్పుపట్టారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మార్వాడి గుజరాత్ గో బ్యాక్ మూమెంట్ చేపట్టిన తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిలమర్తి రవి చేపట్టిన ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. తొందర్లోనే రాష్ట్ర మూమెంట్ నాయకులను కలిసి జిల్లా మండల నియోజకవర్గస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మార్వాడి గోబ్యాక్ మూమెంట్లో క్రియాశీలక పాత్ర పోషిస్తామని తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ధనుంయ నాయుడు ఎన్నిక



నేరేడుచర్ల,మేజర్ న్యూస్: మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరిగిన సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభల్లో పట్టణానికి చెందిన ధూళిపాళ ధనుంజయనాయుడు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైయ్యారు. ధనుంజయనాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్‌లో సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరారు. ఆ తరువాత కాలంలో సిపిఐ అనుబంధ ప్రజాసంఘాలలో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ప్రాంతంలోని అనేక మందికి నాట్యంలో శిక్షణ ఇస్తూ ప్రజానాట్యమండలి హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమారు 15 సంవత్సరాలు పనిచేశారు. ఆ తరువాత మిర్యాలగూడలో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ హుజూర్‌నగర్ నియోజకవర్గంగా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలోని పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలోని సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి నేరేడుచర్లలో స్థిరపడి నే రేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి, పెన్‌పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ గత సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైయ్యారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా స్థానం కల్పించి తన ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ధనుంజయ నాయుడు ఎన్నిక కావడం పట్ల సిపిఐ నాకులు కత్తి శ్రీనివాసరెడ్డి,యల్లబోయిన సింహాద్రి, రావుల సత్యం, లక్ష్మి, చిలకరాజు శ్రీను, పిల్లుట్ల కనకయ్య, ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, పరికె భరత్, ముళ్ల జానయ్య, పున్నయ్యలు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని ముందుకు వెళ్లాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : విద్యార్థులు జీవితంలో లక్ష్యాలను ఎంచుకుని ముందుకు వెళ్లాలని మోటివేషనల్ స్పీకర్, యాంటీడ్రగ్ సోల్జర్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన మండలంలోని దాసారం ప్రభుత్వ పాఠశాలలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా మోటివేషనల్ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వలన శరీరంలో వచ్చే మార్పులు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలునాయక్, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, కీత కనకయ్య, కర్రి సూర్యనారాయణరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.




# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం 83వ రోజుకు చేరింది. మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డులోని రామాపురం, కోట్లగడ్డ నందు వార్డు ప్రజలకు తడిపొడి చెత్తపై, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారు చేసుకునే విధానంపై మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, అధికారులు అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బందిచే రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. దోమల వృద్ధిని అరికట్టడానికి వివిధ వార్డులలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు,ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## – జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శిరీష




రామన్నపేట, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. శిరీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గవ్వ జ్యోతి అధ్యక్షతన మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యమన్నారు. విద్యా హక్కు చట్టం, ఫోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు,బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి మస్జిద్, డేవిడ్, కునూరు శ్రీనివాస్, ఎస్: నాగరాజు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరీ సేవా కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమావాస్యను పురస్కరించుకుని దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, వుటుకూరి నటరాజు, కందిబండ శ్రీనివాసరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు,అశోక్, బోనగిరి అంజయ్య, పోతుగంటి సత్యనారాయణ, పాల్వాయి కృష్ణమూర్తి, నీలా శ్రీనివాస్, చెరకు రాము, గుంటూరు శ్రీనివాస్, నోముల రామారావు, పాల్వాయి గోపాలకృష్ణ, వీరవెల్లి శ్రీనివాస్, కందిబండ రవి, కొత్త రాము,వజ్రపు చిన్న వెంకటేశ్వర్లు, వుటుకూరి చిన్న సైదయ్య, కందిబండ సైదయ్య, చెక్క గురునాథం, అనిల్ గుప్తా, చారి పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం అలసత్వంతో వల్లనే అభివృద్ధి వెనుకబడింది

## – భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి





రామన్నపేట, మేజర్‌న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వం అలసత్వం వలనే అభివృద్ధి అభివృద్ధి వెనుకబడిందిని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రె డ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసి మాట్లాడారు. కమిషన్లకు కక్కుర్తి పడి బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకతిన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే అభివృద్ధి వైపు దూసుకవెళ్తున్నమని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని పేదవాడి కలలు కాంగ్రెస్ పాలనలోనే సహకారం అవుతున్నాయని, అతి త్వరలోనే శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి త్వరలోనే నూతన భవనాలు మంజూరు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి, సిఎం దృష్టికి తీసుకవెళ్లి వంద పడకల ఆసుపత్రికి ప్రయత్నం చేస్తానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి లాగా పనిచేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని అలా చేసినప్పుడే ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి క్షేత్రస్థాయిలోకి వెళ్తాయని అన్నారు. రామన్నపేట ఎంతో అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాన న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జెల్లా వెంకటేశం, ఎం.డి రెహన్, ఫృథ్వీరాజ్, గుత్తా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : స్థానిక వాసవిక్లబ్,వాసవి వనితక్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ బండి మోహన్‌బాబు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు మాట్లాడుతూ గత 8 నెలల నుండి అన్నదానం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఝాన్సీరాణి, వెంకటేశ్వర్లు,ప్రవళిక, హరీష్,నాగేశ్వరరావు,ఇందిరవె ంకయ్య, శ్రీనివాసరావు, సతీష్, నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణ, నాని, దయాకర్, చిన నర్సింహారావు, పురుషోత్తం, ప్రవీణ్, నరసింహారావు, కళావతి, శ్రీనివాసరావు, సత్యనారాయణ, స్వామి, గీతఆనంద్, స్రవంతి, పావని, సుభాషిణి,మౌనిక,శ్యామల, వెంకటలక్ష్మి, ఇందిరా, సాంబశివరావు, వాణి,రాజేశ్వరీ, కళావతి పాల్గొన్నారు.



# సుప్రీంకు "మాచన" ప్రార్ధన

## పొగాకు నియంత్రణ కోసం లేఖ

## యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నేషనల్ టుబాకో కంట్రోల్ హీరో పురస్కార గ్రహీత మాచన. రఘునందన్, దేశ వ్యాప్తంగా యువత పొగాకు ఉత్పత్తులకు బలి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రెండు దశాబ్దాలకు పైగా.. మాచన రఘునందన్ పొగాకు నియంత్రణకు విశేష కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే జులై లో రాష్ట్రపతి భవన్ నుంచి సైతం అనూహ్య స్పందన వచ్చింది. రాష్ట్రపతిని కలిసే అవకాశం కూడా వచ్చింది. స్కూళ్లు, కాలేజీల వద్ద సిగరెట్, పొగాకు ఉత్పత్తుల విక్రయాల నియంత్రణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రపతి భవన్ అధికారులు ఆయా రాష్ట్రాలకు నిర్దేశాలు జారీ చేశారు.యువత పొగాకు ఉత్పత్తులకు అలవాటు కాకుండా చిత్త శుద్ధితో చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రాలకు సూచించారు. కాగా.. రాష్ట్రపతి భవన్ నుంచి నిర్దేశాలు అందినప్పటికీ, రాష్ట్రాలు ఆ దిశగా పెద్దగా ప్రయత్నం చేస్తున్న దాఖలాలు లేవు. దీంతో గురువారం నాడు రఘునందన్ సుప్రీం కోర్టుకు ఓ లేఖను ఇ మెయిల్ ద్వారా పంపారు. అయితే అదే లేఖను రిజిస్టర్డ్ పోస్ట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి శుక్రవారం నాడు ఫోన్ చేసి చెప్పారు.ఈ మేరకు శనివారం నాడు రఘునందన్ సుప్రీం కోర్టుకు సమగ్ర వివరాలతో కూడిన లేఖ ను పంపారు. "పొగాకు నియంత్రణ కోసం ప్రార్ధన" అని పేర్కొంటూ.. విద్యార్థులు, యువత సిగరెట్‌లకు అలవాటు కావద్దు. అంటే సిగరెట్ ల పై సుంకం అధికం చేయడం కాకుండా స్మోకింగ్ చేయడం వల్ల కలిగే అనర్ధాలను అర్థం అయ్యేలా స్టూడెంట్స్‌కు, యూత్‌కి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ తన ప్రార్ధనలో సుప్రీం కోర్టు ను వేడుకున్నారు. మొన్న ఆగస్టు 15న మాచనకు కేంద్ర ప్రభుత్వ సంస్థ స్ట్రాటజిక్ ఇన్స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ హెల్త్( సైఫర్) నేషనల్ టుబాకో కంట్రోల్ హీరో అవార్డ్ ప్రదానం చేసింది.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్ అన్నారు.శనివారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. అనంతరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించడం చట్టవిరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి శిక్షలు విధించబడతాయి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరాలు నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా నరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012వ సంవత్సరం నుండి అమలులోకి వచ్చిందన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగారశిక్ష,ఉరిశిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోనుకాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో పవ్వ శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదాహుస్సేన్, ఏజీపీలు రేణుకాదేవి, సురేష్‌కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్యా సుశీల, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జూలూరు-రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు - రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామ శివారులో ఉన్న జూలూరు-రుద్రవెల్లి మూసీ బ్రిడ్జిపై బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల యాదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనం వల్ల బ్రిడ్జి పనులను అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కనీసం ఏ ఒక్క బ్రిడ్జిని కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**అన్నింటికీ ఇదే ప్రధాన మార్గం..**

పోచంపల్లి మండల కేంద్రం నుంచి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదగిరిగుట్ట, బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్, భువనగిరికి వెళ్లేందుకు జూలురు - రుద్రవెల్లి ప్రధాన రహదారి ఇదేనని యాదిరెడ్డి తెలిపారు. ఇటీవల కురిసన వర్షాలతో మూసీ ఉధృతంగా ప్రవహించి, జిల్లా కేంద్రంతో పోచంపల్లికి రాకపోకలు స్తంభించిపోయాయని వాపోయారు. దీంతో మండల కేంద్రంతోపాటు ఈ మార్గంపై ఆధారపడ్డ వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన కార్యక్రమాలకే పరిమితం అయ్యారని, అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. బ్రిడ్జి నిర్మాణ విషయమై ప్రభుత్వ అధికారులు, పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వరావుకు వినతి పత్రం అందజేశారు. బీజేపీ పోచంపల్లి మండల శాఖ అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహేష్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎన్నం శివకుమార్, సుర్కంటి రంగారెడ్డి, చిక్క కృష్ణ, మేకల చొక్కారెడ్డి, గంజి బసవలింగం, జిల్లా కౌన్సిలర్ మెంబర్ పల్లెకాడి బసవయ్య, మండల ఉపాధ్యక్షుడు సుర్వి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, బీజేవైఎం అధ్యక్షుడు చంద్రవాస్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గొలనుకొండ ప్రభాకర్, నాయకులు బైరు వెంకటేశ్, తండ రమేశ్, ఎర్ర లక్ష్మణ్, ఏలే శ్రీను, చింతల ఉపేందర్, తుమ్మ లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, జంగయ్య, వెంకటేశ్, సత్యనారాయణ, అంబదాస్, సుశీల, సాయిలు, మణికంత, నరసింహా, వంశీ, లింగస్వామి, బాలరాజు, జగదీశ్, భాను, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


**నేరేడుచర్ల ః** విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలకు దూరంగా




ఉండాలని ఎస్ఐ రవీందర్‌నాయక్ కోరారు. శనివారం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ట్రైనర్ పొలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాల వైపు పయనించాలన్నారు. నారీసెల్ రీజనల్ డైరక్టర్ యాంటీడ్రగ్ సోల్జర్ వీరవెల్లి శ్రీలత మాట్లాడుతూ చాకెట్లు, బిస్కెట్లు, ఐస్‌క్రీమ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపల్ సీతారాంరెడ్డి, హెచ్‌ఎం వెంకటాచారి,పీఈటీ శ్రవణ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# యురియా రైతులకి అందుబాటులోకి తీసుకురావాలి

## - డాక్టర్ చినుకని శివప్రసాద్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః యురియా రైతులకి అందుబాటులోకి తీసుకురావాలని డాక్టర్ చినుకని శివప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యురియా కొరత ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నట్లు అన్నారు. 1.32 లక్షల ఎకరాల విస్తిరణంలో సాగు అయిందని గణంగాలు చేబుతుంటే దానికి తగినంత యురియా నిలువలు లేకపోవడం ప్రభుత్వ వైఫల్యంగా ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల శ్రద్ద చూపి ఆదుకొవాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన తీవ్ర పరిణామాలు ఎదురుకొవలసి వస్తుందని అన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం పెంపొందుతుంది

## గుడిపాటి సైదులు



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం పెంపొందుతుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) మండలస్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దయానంద్, మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, నోడల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నరేష్, పాఠశాల పిడి యాకయ్య, పిఈటీలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ తరుపున ఆర్ధిక సహాయం అందజేత



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పురపాలక పరిధి తంగడపల్లి గ్రామానిక చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు దేశగోని అంజయ్య కుమారుడు దేశగొని వెంకటేష్ ఆనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసు కొని రాజీవ్ స్మారక ఫౌండేషన్ తరుపున 15000 రూ॥లు ఆర్థిక సహాయం వ్యవసాయ మార్కేట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శనివారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎంఎ ఖయ్యూం, ఆర్గనైజింగ్ సెక్రటరి నల్ల నర్సింహ, అచ్చయ్య, రాజయ్య, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభించిన ఎర్నేని



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలు రాజీ లేని కృషి చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ మునిసిపల్ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ 1వ వార్డులో ఎమ్మెల్యే పద్మావతి తన నిధుల నుండి మంజూరు చేసిన 3లక్షల రూ.లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కోదాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలు రైతులకు సాగు నీటి కోసం, గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీరు, విద్యుత్, పాఠశాలలు, అంగన్వాడీ ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్నారు అనిఅన్నారు. నేడు జిల్లాలో కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో ఉందన్నారు. పనుల జాతరతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కోదాడ పట్టణంలో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు.కోదాడ ప్రజలు అభివృద్ధిలో భాగ స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, లైటింగ్ ప్రసాద్, మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజాం, కృష్ణ బాబు వీరబాబు, జానీ పగ్గిళ్ల వెంకన్న, రఫీ, లక్ష్మి బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం తదితరులు ఉన్నారు.

# ప్రజల డబ్బు దోచుకునే వారికి సవరణ బిల్లు గట్టి హెచ్చరిక

## – బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

## – ఇకపై అవినీతికి పాల్పడేవారికి రక్షణలేని పరిస్థితి..?



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజల డబ్బు దోచుకునే వారికి రాజ్యాంగ సవరణ బిల్లు గట్టి హెచ్చరిక లాంటిదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతి నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాజ్య సవరణ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. దీంతో రాజకీయ వర్గాల్లో కలకలం ప్రారంభం అయిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం కలిగించే దిశగా కేంద్ర హోరీమ్ శాఖ మంత్రి  అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన రాజ్యాంగా సవరణ బిల్లులు నూతనంగా మూడు నూతన చట్టాలను సంబంధిన అంశాలను లోక్ సభలో ప్రవేశ పెట్టగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరం అని మండిపడ్డారు.అవినీతి కేసుల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో మార్పులు చేయడమే కాకుండా, అధికారం దుర్వినియోగం చేసే అధికారులపై నేరుగా శిక్షలు విధించే నిబంధనలు కూడా ఇందులో చేర్చడం హర్షణీయమన్నారు. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసే వారిని వదిలిపెట్టమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో అవినీతిపరుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయన్నారు. కొత్త బిల్లుతో అవినీతి నిరోధక సంస్థలకు మరింత అధికారాలు లభించనున్నాయనీ వెల్లడించారు. సామాన్య ప్రజలు ఈ బిల్లును స్వాగతిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ధైర్య నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నారన్నారు. ఇకపై అవినీతికి పాల్పడేవారికి రక్షణలేని పరిస్థితి రాబోతోందని విశ్లేషకులు పేర్కొంటున్నారన్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే నిజమైన ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోందనీ తెలిపారు.దేశవ్యాప్తంగా రాజ్యాంగ సవరణ బిల్లులకు, మేధావుల, ప్రజల సంపూర్ణ మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మునుగోడు పట్టణ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

## – సామాజిక సేవకులు కంచర్ల సందీప్

## – గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పూజ సామాగ్రి బహుకరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అని సామాజిక సేవకులు కంచర్ల సందీప్ అన్నారు. మండల కేంద్రంలో ఐకాన్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పే శ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు శనివారం తన వంతుగా రూ.2,116 రూపాయల పూజ సామాగ్రిని బహుకరించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి  విగ్రహం ఇప్పించారనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సామాజిక సేవకులు కంచర్ల సందీప్ పూజ సామాగ్రిని అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్స్ యూత్ సభ్యులు యేటా గణేష్, యేటా మధు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపురం గ్రామాన్ని పరిశీలించిన కలెక్టర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో పారిశుద్ధ్యం పనులు జరుగుతున్నాయా అని, ఆయిల్ బాల్స్ పై గ్రామస్థులకి అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకి గ్రామాల్లో నెలకొన్న పరిస్థితి పై కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. మీ గ్రామంలో వర్షపు నీరు నిలిచిన గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారా, ఫాగింగ్ చేశారా అని  ఆరా తీశారు. మీ గ్రామంలో ఎవరికి అయిన జ్వరాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, అన్ని నిర్మాణ పనులు జరుగుతున్నాయ అని ఎంపిడిఓని అడిగి తెలుసుకున్నారు. పేదవారు ఎవరైనా కట్టుకోలేని పరిస్థితిలో ఉంటే గ్రామంలో ఉన్న మరొక అర్హులైన వారికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఈడి బల్బుల పంపిణీ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన యువకుడు యరగాని నాగరాజు గ్రామంలో వీధి లైట్లు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులను గుర్తించి గ్రామపంచాయతీ వారికి శనివారం 130 ఎల్ఈడి బల్బులను పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలో విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం జరిగింది. గ్రామాభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తున్న నాగరాజుకు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం అధిక సంఖ్యలో స్వామి వారి భక్తులు ఆలయానికి విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, భక్తులు నిత్యా పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. నిత్యా కల్యా ణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండ క్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి కనిపించింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అనేక రకాలుగా సంక్షేమ అభివృద్ధి పథకాలు నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు స్పష్టం వ్యక్తం చేశారు. శనివారం తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదని, ప్రభుత్వం నుండి చేకూర్చే ప్రతి ఫలాన్ని లబ్ధిదారులు సభ్యునిగా చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, స్థానిక ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, డి.ఎంపీఓ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ ఏ.సంతోష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.జ్యోతి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి ఘన స్వాగతం



హాలియా, మేజర్ న్యూస్ : హాలియా పట్టణంలోని సాయి బాబా దేవాలయానికి వచ్చిన నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నకి ఘన స్వాగతం పలికిన పిఆర్‌టియుటిఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర, తిరుమలగిరి సాగర్, అనుముల, నిడమానూరు, త్రిపురారం మండలాల శ్రేణులు ప్రముఖ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఎయిమ్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

## ఉద్యోగాలు అముకుంటున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

## బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్





బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ ఎయిమ్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఈ నెల 25 సోమవారం రోజు ఎయిమ్స్ ముందు స్థానికులతో కలిసి శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు.శనివారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోళి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించి దీక్ష కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి దీక్ష కరపత్రం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ ఏర్పాటు కోసం భూమలు త్యాగాలు చేసి,గాలి,నీటి కాలుష్యాన్ని భరిస్తూ జీవిస్తున్న స్థానికులకు ఎయిమ్స్‌లో ఉద్యోగాలు దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎయిమ్స్ కాంట్రాక్టర్లు దొంగ చాటున ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు అమ్ముకుంటూ స్థానికులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.ఉద్యోగాలు అమ్ముకుంటున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంటింటికీ కరపత్రం పంపిణీ చేసి ఎయిమ్స్‌లో జరుగుతున్న అక్రమాల గురించి ప్రజలకు వివరిస్తామని తెలిపారు.కేంద్రం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ఈ సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.సోమవారం ఎయిమ్స్ గేటు ముందు జరిగే శాంతి యుత దీక్షకు ప్రతీ ఒక్కరు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిమ్స్ ఆసుపత్రి కాదని ఇది పెద్ద కార్పొరేట్ ఆఫీస్ అని అన్నారు.బీబీనగర్ పట్టణానికే తలమానికం అని చెప్పుకుంటున్న ఎయిమ్స్ ఆసుపత్రిలో స్థానికులకు ఉద్యోగాలు కేటాయించడంలో విఫలమైందని తెలిపారు.స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చే వరకు అందరం కలిసి పోరాటం చేదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమృతం శివకుమార్,దేవరకొండ శ్రీనివాస్,పంజాల మహేష్ గౌడ్,దేవరుప్పల పృద్వీరాజ్,సొట్ట శ్రీనివాస్,పొట్ట రాజు,కుంశగల మురళి,పేరబోయిన నరేష్ యాదవ్,వంగరి పరంకుంశం,బోయిన కృష్ణ,మిట్టు,జానీ,అశోక్,శ్రీకాంత్,కుమార్,పాండురంగచారి,మహేష్,గోరుకంటి శివ,ఆకుల సాయి,సంతోష్,ఫసివుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాస ముగింపు పూజలు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
పట్టణ కేంద్రంలోని బిసి కాలనీ శ్రీ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాస ముగింపు పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి ఆధ్వర్యంలో వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ముత్యాల సత్తి రెడ్డి, లక్ష్మారెడ్డి, హనుమంత రెడ్డి, రామనర్సమ్మ, పుష్పలత, ధనలక్ష్మి, సామిడి రాఘువ రెడ్డి లు పాల్గొని స్వామి వారికి అభిషేకం జరిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస చారి, ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు దండ అరుణ్, పోలోజు శ్రీదర్ బాబు, బొడిగే బాల కృష్ణ, బిక్షపతి, విరేశం, బాలరాజు, శివ జనార్ధన్, చంద్రయ్య, రామదాసు, జగ్నథ్, భాస్కర్, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గోన్నారు.



**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శ్రావణ



మాస ముగింపు ఉత్సవం పురస్కరించుకొని స్వామివారికి మహన్యస పుర్వక ఏకాదశ రుద్రాబిషేకం, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు వేద పండితులచే భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం ఆర్యావైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, పురపాలక కమిషనర్ గుత్త వెంకట రామిరెడ్డి, మేనేజర్ శ్రీదర్ రెడ్డి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్, వర్కల వెన్నెల-రవి, తూర్పటి నర్సింహ, ఉప్పల కుసుమ-కృష్ణ, మంచికంటి భాస్కర్-ప్రమీల, వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, సందగళ్ళ విజయ- సతీష్, గొవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చండూర్‌లో మాడివేలు మాచిదేవుడు సీతాలమ్మల బోనాలు

చండూర్, మేజర్‌న్యూస్ : శ్రీశ్రీశ్రీ మాడివేలు మాచిదేవుడు సీతాలమ్మల కళ్యాణం, బోనాలు సప్తమ (7వ)వార్షికోత్సవంలో భాగంగా గురువారం చండూరు మున్సిపాలిటీలోని మడేలయ్య గుడి దగ్గర స్వామి వారికి అభిషేకం, మడేలయ్యా సీతాలమ్మల కళ్యాణం, ఎల్లమ్మ తల్లి, ఈదమ్మ తల్లి పూజ కార్యక్రమం కన్నుల పండగ గా అంగరంగ వైభవంగా చాకలి కులస్తులు జరుపుకోవడం జరిగింది. 22.08.2025 శ్రావణమాసం చివరి శుక్రవారం సాయంత్రం మడేలయ్యాబి సీతాలమ్మ, ఈదమ్మ, ఎల్లమ్మ దేవతల బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ, నాగిళ్ళ శంకర్ భూతరాజు దేవదాసు, భూతరాజు వెంకన్న, సంగెపు వెంకన్న మల్లేష్, భూతరాజు పాండు, నాని సూర్యం, నాగిళ్ళ బిక్షం కృష్ణ, యాదయ్య, చాకలి(రజక) కులస్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలు చేసిన భూములను విక్రయించిన రియల్ ఎస్టేట్ బ్రోకరు

## - తమకు న్యాయం చేయాలని బాధిత రజక కులస్తుల డిమాండ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట: వారసత్వంగా కౌలు రైతుల హక్కుల చట్టం కింద సర్వే నంబర్ 373 సంక్రమించిన 47 ఎకరాల భూమిని తమకు తెలియకుండా నేకొంత మంది గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పోర్జరీ సంతకాలు ప్రైవేట్ కంపెనీకి విక్రయించారని బాధిత రజక కులస్తులు ఆవేదన చెందారు. దీంతో పాటు అదే భూమిపై తమకు తెలియకుండానే తిరిగి హక్కుల కోసం కోర్టులో కేసు వేసిన సంగతి తెలిసి ఆశ్చర్యపోయామని అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో బాదిత రజక కులస్తులు కొమ్మరాజు చంద్రయ్య, కొమ్మరాజు లక్ష్మయ్య, గడసంతల మల్లేశం, కొమ్మరాజు సత్యనారాయణ, వడ్లకొండ బుచ్చాలు, గడసంతల శేఖర్ శనివారం విలేకరుల సమావేశంలో తమ సమస్యను వివరించారు. గత 2015 సంవత్సరంలో నాలుగు డ్యాకుమెంట్లను సృష్టించి విక్రయించి డబ్బులు దండుకుని అసలైన వారసులైన తమకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. దీంతోపాటు తమకు తెలియకుండా రజక కులస్తులైన 27 మందిలో 15 మంది రజక కులస్తులపై 12 మంది కోర్టులో ఫోర్జరీ సంతకాలను సృష్టించి తిరిగి ఆదే భూమిపై కేసు వేశారని ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇంత జరుగుతున్నా తమకు తెలియలేదని, ఇటీవల కోర్టులో విచారించగా కేసులు వేశారన్న విషయం బట్టబయలైందన్నారు. వారికి తెలియకుండానే కొంత మంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు స్వంత అన్నదమ్ముల మీదనే కేసులు వేసిన్నట్లుగా గందరగోళాన్ని సృష్టించి రజక కులస్తుల మధ్యలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఫోర్జరీ సంతకాలతో కేసులు వేసిన వాటిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే కొంత మంది బ్రోకర్ల భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. 47 ఎకరాల భూమిపై హక్కులను సాధించేందుకు న్యాయ పోరాటానికి సిద్ధమయ్యామని అన్నారు. ఫోర్జరీ సంతకాలు చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.

# నల్గొండలో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు





నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్గొండలోని మేకల అభినవ్ ఔట్డోర్ స్టేడియంలో17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో పురుషుల వాలీబాల్‌లో15 జట్లు,మహిళల త్రోబాల్‌లో10 జట్లు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్, డివైఎస్ఓ అక్బర్ అలీ,లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ కె.సతీష్,కేబినెట్ సెక్రెటరీ రామకృష్ణ, ఎస్ జిఎఫ్ సెక్రెటరీ విమల,టి జి పి ఇడి,ఈ టి సెక్రెటరీ కవిత,పేట టీఎస్ సెక్రెటరీ శ్రీనివాస్,తెలంగాణ టిఇటి సెక్రటరీ వెంకట్ రామ్ రెడ్డిలు హాజరై ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు.ఆటగాళ్ళు,ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకలను తిలకించారు.గాయత్రి పేరిణి నాట్యం అందరినీ ఆకట్టుకుంది. కోలాటం,వివిధ సాంస్కృతిక అంశాలతో కోలాహలంగా గ్రామోత్సవం జరిగింది. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవంను గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించినదని ఈశా నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణలలో 22 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆగస్టు15 నుంచి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్ జిల్లా స్థాయి, డివిజనల్ రాష్ట్ర స్థాయి,ఫైనల్ దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ-3 దశల్లో మ్యాచ్‌లు జరుగుతాయి.ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్,నగదు బహుమానం ఉంటుంది.సద్గురు వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుందని ఇశా గ్రామోత్సవం నిర్వాహకులు తెలిపారు.విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేయబడతాయి.వాలీబాల్ పురుషులు రూ.5 లక్షలు,త్రోబాల్ మహిళలు రూ.5 లక్షలు.మొత్తంగా కోటికి పైగా నగదు బహుమతులు ఉంటాయని ఇశా గ్రామోత్సవం నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

## మండల విద్యాధికారి బాలాజీ నాయక్

దామరచర్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో గల బోత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో ప్రెషర్స్ డే వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి బాలాజి నాయక్, జిహెచ్ఎమ్ కోల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, చదువుతోపాటు ఆటపాటలలో చురుకుగా ఉండాలని, యుక్త వయస్సు చెడు వ్యసనాలకు బానిస కావద్దని నిత్యజీవితంలో మొబైల్ ఫోన్ భాగం అయినప్పటి అవసరం మేరకే ఉపయోగించాలని తెలియజేశారు. విద్యార్థి దశ నుండి ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధనము కృషి చేయాలని తెలియజేశారు.ఈ సందర్భగా ప్రిన్సిపాల్ పోతురాజ నరహరి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆట పాటలలో కూడ ప్రతిభను చాటుకోవాలనికి, విద్యార్థి తన లక్ష్యసాధనలో క్రమశిక్షణ పాటించినట్లయితే అత్యున్నత శిఖరాలను చేరుకుంటారని తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయాజ్,భాస్కర్,రాజు,రాము, శీను నాయక్, హుస్సేను, ప్రసాద్, యాదగిరి,రవికాంత్,విద్యాసాగర్, సతీష్, రాంబాబు, రహీం,సమీనా, దుర్గా,కవిత మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.